## సాధిక్ సఫీయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీకి శ్రీకారం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో సాధిక్ సఫియా గోల్డెన్ ఫౌండేషన్ వారు రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్

అధ్యక్షులు సయ్యద్ రసూల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సందర్భంగా వేములవాడ పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు చెందిన వింతంతు మహిళలు, ఒంటరి మహిళలకు చీరెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిరుపేద వికలాంగులకు కూడా బట్టలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అవసరమున్న నిరుపేదలు స్వర్గీయ సాదిక్ సఫియా గోల్డెన్ ఫౌండేషన్ సభ్యులకు నేరుగా గానీ, ఫోన్ నెం.9246819468 ను సంప్రదించి శనివారం లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా పౌండేషన్ తరపున నిరుపేదలకు సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా నిరుపేదలకు సహాయం చేయాలని, లేనిపక్షంలోసాధిక్ సఫీయా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు చేయవచ్చునని సూచించారు. సాధిక్ సఫియా గోల్డెన్ ఫౌండేషన్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిరుపేద కుటుంబాల దృష్టిలో పెట్టుకొని తన అమ్మ నాన్న పేరు మీద సాధిక్ సఫియా గోల్డెన్ ఫౌండేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సీనియర్ రిపోర్టర్ కన్జ్యూమర్ కౌన్సిల్ అధ్యక్షులు హబీబ్ పాషా, అహమద్ నావస్, సాబీర్, సీనియర్ రిపోర్టర్ సయ్యద్ అలీ, మొహమ్మద్ కరీం, అహమద్ లు ఉన్నారు

## నెలరోజుల పాటు క్రీడా శిక్షణ శిభిరాలు

### -జిల్లా యువజన శాఖ సూపరిడెంట్ వెంకటేశం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యములో మే 1నుండి 31వరకు 30రోజులపాటు వేసవి కాలపు క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన శాఖ సూపరిడెంట్ వెంకటేశం తెలిపారు. ఈ శిబిరాలు కబడ్డీ జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 శిక్షణా కేంద్రాలను ఎంపిక చేసిన వాటిలో వేములవాడ రూరల్ మండలంలోని నూకల మర్రి, వన్ పల్లి (కబడ్డీ), ఎల్లారెడ్డిపేట మండలం వెంకట్రావుపేట, బొప్పాపూర్, ముస్తాబాద్ మండలం గూడెంలో (వాలీబాల్) శిక్షణలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే బోయినపల్లి మండలం కొదురుపాకలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో తైక్వాండో (రాజేందర్ ), వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో కరాటే, (మన్నాన్ ),తంగళ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో (యోగా), కోనరావుపేట మండలం నాగారంలోని ప్రజా పరిషత్ పాఠశాలల్లో (ఆర్చరీ) శిక్షణ తరగతులు లీగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు వినియోగించుకోవాలని వారు కోరారు. ప్ర

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరికలు : మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, ఏప్రిల్ 29 : రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీనివాసపురం బిజినగడ్డతండాకు చెందిన దాదాపు 30 మంది వెంకటేశ్ నాయక్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్ర పాలనలో తెలంగాణ అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క గిరిజనుడు తాగునీటికి ఇబ్బంది పడొద్దు : మంత్రి సత్యవతి



హైదరాబాద్, ఏప్రిల్ 29: ఈ ఎండాకాలంలో ఏ ఒక్క గిరిజన ఆవాసం కూడా తాగునీటి కోసం ఇబ్బంది పడొద్దు. అందుకు కావాల్సిన అన్ని వసతులు వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. ఎండాకాలంలో మారుమూల, సుదూర ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాల్లో తాగునీటి వసతులపై మంత్రి సత్యవతి శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ క్రిస్టినా జడ్ చోంగ్తు, ఉన్నతాధికారులతో కలిసి ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో వెబినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రాకముందు గ్రామాలకు తాగునీటి కొరత ఉండేది. వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు ఇచ్చేవాళ్లం. గిరిజన గ్రామాల గోస చెప్పేది కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ తెచ్చాక దాని ద్వారా 99 శాతం గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు ఇస్తున్నామని మంత్రిత తెలిపారు.

ఆగిపోయిన ఆ ఒక్క శాతం కూడా సుదూర ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాలే. మొత్తం రాష్ట్రంలో మిషన్ భగీరథ ఇబ్బందులున్నవి 105 ఆవాసాలు మాత్రమే. వీటిల్లో కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఉండడం వల్ల అక్కడ కరెంటు లేక తాగునీటి సమస్య ఉంది.

సీఎం ప్రతి గిరిజన ఆవాసానికి 3 ఫేజ్ కరెంటు ఇవ్వాలని నిర్ణయించారు. కరెంటు లేనిచోట సోలార్ ద్వారా విద్యుత్ అందించాలన్నారు.

గిరిజన ప్రాంతాల్లోని కలెక్టర్లు, ప్రాజెక్టు అధికారులు, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో నీటి ఎద్దడి రాకుండా చూడాలి. గతంలో రాష్ట్రంలో సగం ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు ఇచ్చేవాళ్లం. ఇప్పుడు రాష్ట్రం మొత్తంలో 30,40 నివాసాలకు ట్యాంకర్లు ఇవ్వడం కష్టం కాదు.

కావున ఈ ఎండాకాలం మొత్తం తాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చోట వాటర్ ట్యాంకర్లతో నీరు అందించాలనలి ఆదేశించారు. తాగు నీటి సమస్య పరిష్కారానికి ఎన్ని పరిష్కార మార్గాలు ఉంటే అన్నింటిని అమలు చేయాలన్నారు. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను తాగునీటి సమస్య తలెత్తకూడదని స్పష్టం చేశారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పులి రాంబాబు గౌడ్‌కు సన్మానం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29:(నేటనిజం ప్రతినిధి):తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ గా నియామకమైనపులి రాంబాబు గౌడ్ ను శుక్రవారం వేములవాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులి రాంబాబు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని, గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడతానని ఆయన తెలిపారు. వేములవాడలో జరగబోయే ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నేరెళ్ల నారాయణ గౌడ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి వస్తాద్ కృష్ణ, కోశాధికారి గోడిసెల శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, జువ్వాజీ రాజశేఖర్, శ్రీనివాస్, నిర్ల వెంకటేశం, సతీష్, రమేష్, గడ్డమీది రాజు, చంద్రగిరి మల్లేశం, పూదురి నాగరాజు, నల్లగొండ రాజు, ముంజ ఉమందర్ గౌడ్, కొత్తపాట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యుత్తమ ఐదో పోలీసు స్టేషన్‌గా 'ఆలేరు' పీఎస్

హైదరాబాద్, ఏప్రిల్ 29: తెలంగాణలోని ఆలేరు పోలీసు స్టేషన్‌కు అరుదైన గౌరవం దక్కింది. దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న పోలీసు స్టేషన్ల టాప్ 75 జాబితాలో ఆలేరు పోలీస్ స్టేషన్ నిలిచింది. కేంద్ర హోంశాఖ విడుదల చేసిన దేశంలోని ఉత్తమ పోలీస్?స్టేషన్ల జాబితాలో జమ్మికుంట పోలీసు స్టేషన్ 5వ స్థానం దక్కించుకుంది. రాష్ట్రంలో ఆలేరు పోలీసు స్టేషన్ అత్యుత్తమ స్టేషన్‌గా నిలిచింది.అయితే పోలీసు స్టేషన్ల పనితీరు, మౌలిక సదుపాయాల ఆధారంగా ఈ ర్యాంకులను ప్రకటించారు. అదే సమయంలో పౌరుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని ర్యాంకులను ప్రకటించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.

భువనగిరి జోన్‌లోని ఆలేరు పోలీసు స్టేషన్.. అత్యుత్తమ ఐదో పీఎస్‌గా నిలవడంపై రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చిన ఎక్సలెన్స్ సర్టిఫికెట్‌ను సీపీ మహేశ్ భగవత్.. స్టేషన్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు పోలీసు స్టేషన్ సిబ్బందిని రాచకొండ సీపీ అభినందించారు. దేశ వ్యాప్తంగా 75 పోలీసు స్టేషన్లను ఎంపిక చేస్తే.. ఆలేరు పీఎస్ ఐదో స్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు సీపీ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పోలీసు స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని తెలిపారు. తెలంగాణ పోలీసులు పౌరులకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నారడానికి ఇది నిదర్శనమని చెప్పారు. నేరాలను పూర్తిగా నిరోధించగలిగామని స్పష్టం చేశారు.

## మహమ్మదీయ మసీదులో ఇఫ్తార్ విందు..



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో గల మహమ్మదీయ మసీదులో ఇఫ్తార్ విందు ను మసీదు మరియు సుభాష్ నగర్ కు చెందిన ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.

ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న షబే ఖదర్ రోజున ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేయడం అనవాయితీ.ఇందులో భాగంగా ఈ యేటి రంజాన్ మాసంలోని 26 వ ఉపవాస దీక్ష విరమణ అనంతరం రుచికరమైన వంటలతో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. ఈ ఇఫ్తార్ విందులో పట్టణ ముస్లిం అధ్యక్షులు అక్రమ్, మహమ్మదీయ మజీద్ కమిటీ కోశాధికారి అజ్మత్ అలీ, మాజీ ముస్లిం కమిటీ అధ్యక్షులు అంజద్ పాషా, యం ఏ ఇలియాస్, సీనియర్ జర్నలిస్టు లు ఎం ఏ మన్నన్, అబ్దుల్ కలీం పాషా, వైనార్టీ నాయకులు షేక్ ఇంతియాజ్, మీర్జా రియాజ్ బేగ్, మొహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ షకీల్,సయ్యద్ ఆన్సర్,మత పెద్దలు ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత.. 5 రాష్ట్రాల్లో భగభగ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: భానుడు భగభగ మండిపోతున్నాడు. దీంతో దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, యూపీ, ఢిల్లీ రాష్ట్రాల్లో మరికొన్ని రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది. ఎండల్లో తిరగవద్దని వాతావరణశాఖ తన వార్నింగ్‌లో పేర్కొన్నది. అయితే మే 3వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. తీవ్రమైన ఎండల వల్ల పలు ఉత్తరాది రాష్ట్రాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హర్యానాలో కరెంటు కోత అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో అత్యధికంగా 46 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. పాటియాలాలో 45.9 డిగ్రీలు, సిర్సా 45.7 డిగ్రీలు, గురుగ్రామ్ 45.6 డిగ్రీలు, జింద్ 44.7 డిగ్రీలు, అమృత్‌సర్ 44 డిగ్రీలు, చండీఘడ్ 42.2 డిగ్రీలు, గురుదాస్పూర్ 40.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## కేసీఆర్ ఆశీర్వాదం కోసమే ప్రగతి భవన్‌కు : మంత్రి రోజా

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా.. శుక్రవారం సాయంత్రం ప్రగతి భవన్‌కు వచ్చారు. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో రోజా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రోజాకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.కేసీఆర్‌తో సమావేశం ముగిసిన అనంతరం రోజా మీడియాతో మాటాడారు. మంత్రి అయ్యాక కుటుంబంతో కలిసి ప్రగతి భవన్‌కు రావాలని కేసీఆర్ ఆహ్వానించారని తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని రోజా పేర్కొన్నారు. కేసీఆర్ తనను ఓ కూతురిగా చూస్తారని, ఆయన ఆశీర్వాదం తీసుకునేందుకు ప్రగతి భవన్‌కు వచ్చానని రోజా స్పష్టం చేశారు.

## రైతుల శ్రేయస్సుకై టీఆర్ఎస్ పనిచేస్తోంది..

-జడ్పీటీసీ మ్యాకల రవి

-వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జడ్పిటిసి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29:(నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం



అనుపురం గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జడ్పీటీసీ మ్యాకల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ నాయకులు రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రైతులకు శాపంగా మారిందని అన్నారు. రైతుల వడ్లు కొనమని చెప్పిన కేంద్ర ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ సరైన బుద్ధి చెప్పారని అన్నారు.

రైతులకు అండగా తెరాస ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఉన్నారని తెలిపారు. రైతు కల్లాల వద్ద బీజేపీ నాయకులు రాజకీయం చేయకూడదని హెచ్చరించారు. కల్లాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు.

వడ్లను తొందరగా కొనుగోలు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరుణంలో అడుగడుగునా అభివృద్ధి జరుగుతుందని, తెరాస ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి వెంకట రమణ రావు ముఖ్య అతిథిగా వేములవాడ జెడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మా బాబు, సహకార సంఘం ఛైర్మన్ సల్మాన్ రెడ్డి, వైస్ చైర్మన్ శీలం చంద్ర శేకర్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఊరడి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ రెగులపాటి హరి చరణ్ రావు, కౌన్సిలర్ కౌన్సిలర్స్ నీలం శేకర్, జడల శ్రీనివాస్, తెరాసా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్స్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డును అడ్డగించిన ఏనుగు- అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

చెన్నై, ఏప్రిల్ 29:: ఒక ఏనుగు రోడ్డును అడ్డగించింది. దీంతో నిలిచిన అంబులెన్స్‌లో ఒక మహిళ ప్రసవించింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. అటవీ ప్రాంతానికి చెందిన నిండు గర్భవతి అయిన 24 ఏండ్ల గిరిజన మహిళకు గురువారం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే ఆ ఘాట్ రోడ్డుపైకి ఒక ఏనుగు వచ్చింది. రోడ్డుకు అడ్డంగా అది ఉండటంతో అంబులెన్స్ నిలిచిపోయింది. అర గంట అయినప్పటికీ ఏనుగు అక్కడి నుంచి కదల లేదు.మరోవైపు అంబులెన్స్‌లో ఉన్న గర్భిణీకి పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. అందులోని వైద్య సిబ్బంది ఆమె ప్రసవానికి సహకరించారు. దీంతో పండంటి బాబుకు ఆ మహిళ జన్మనిచ్చింది. ఇది జరిగిన కొంత సేపటికి ఆ ఏనుగు అక్కడి నుంచి కదిలింది. రోడ్డును వదలి అడవిలోకి వెళ్లిపోయింది. దీంతో మహిళతోపాటు పసి బిడ్డను అంబులెన్స్‌లో స్థానిక గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## పాలనా ఫలాలు ప్రజలకు చేరువ చేస్తున్న సీఎం కేసీఆర్: మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 29:శామీర్ పేట మండలం లోని తూంకుంట మునిసిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనాన్ని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. రాబోయే 'మే' నెలలో ఈ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశములో ఎక్కడా లేని విధంగా, పాలన ఫలాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పముతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రములోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేశారని తెలిపారు.

ప్రతి నూతన జిల్లాలో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలను నిర్మాణము చేపట్టినట్టు తెలిపారు. సమీకృత కార్యాలయ సముదాయాల వల్ల ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అవకాశం వుందన్నారు. కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకు దాదాపు అన్నీ జిల్లాల్లో సమీకృత జిల్లా కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు.ఈ సమీక్షా సమావేశములో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,జిల్లా గ్రంథా లయ సంస్థ ఛైర్మన్ నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకోవాలి : పోలీసు కమిషనర్

నిజామాబాద్, ఏప్రిల్ 29: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బందికి మోబైలేజేషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ కె.ఆర్.నాగరాజు హాజరయ్యారు. మొదట సిబ్బంది నుండి పోలీస్ కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ? ఫేస్ 1, ఫేస్ 2 లు ఈనెల 22 నుండి 28 వరకు మోబైలేజేషన్ శిక్షణ నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణ కాలంలో ఫిజికల్ ఎక్సర్ సైజ్ ,యోగ, స్కాడ్ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఆయుధాలపై అవగాహన, ఫైరింగ్ ప్రాక్టీసు, ఫీల్డ్ క్రాఫ్ట్, మొదలగు వాటి పట్ల తర్ఫీదు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాల సమయంలో ఏవిధంగా ఆత్మరక్షణ చేసుకోవాలో తర్ఫీదు, ప్రతిరోజు సాయంత్రం, స్పోర్ట్స్ తర్ఫీదు, సిబ్బంది ఎల్లప్పుడు ఫిజికల్ ఫిట్నెస్ గా ఉన్నప్పుడే చక్కగా విధులు నిర్వహిస్తారన్నారు. సమాజంలో పోలీసులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వి.అరవింద్ బాబు, అదనపు డి.సి.పి (అడ్మిన్ ) ఉషా విశ్వనాథ్, అదనపు డి.సి.పి పీ గిరిరాజ్, అదనపు డి.సి.పి (ఆపరేషన్) నరేందర్ రెడ్డి, సీసీఎస్ ఏసీపీ కె. కరుణసాగర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ శ్రీహరి, రిజర్వ్ ఇన్ స్పెక్టర్స్ అనిల్ కుమార్, శైలెంధర్, శేఖర్, ఆర్ఎస్సైలు, సిబ్బంది హాజరయ్యారు.

## రూ . కోటికి పైగా విలువైన జింక కొమ్ములతో పట్టుబడిన మహిళ!




న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: అంతర్జాతీయ మార్కెట్‌లో రూ కోటిన్నర విలువైన జింక కొమ్ములతో పట్టుబడిన మహిళ (23)ను ఢిల్లీలోని తిమార్పూర్ ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళ నుంచి జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు.నిందితురాలిని అరుణా నగర్, మజ్నూకా టిల్లాకు చెందిన చోటీ అలియాస్ ఫాతిమాగా గుర్తించారు. తిమార్పూర్ ప్రాంతంలో మహిళ జింక కొమ్ములను విక్రయిస్తోందనే సమాచారంతో అటవీ వన్యప్రాణుల శాఖ అధికారులతో కలిసి పోలీసులు దాడులు చేపట్టి నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.ఢిల్లీలో జింక కొమ్ములను విక్రయించేందుకు తాను యూపీలోని బహ్రీక్‌కు చెందిన గోపాల్ ఠాకూర్ వద్ద వీటిని కొనుగోలు చేశానని విచారణలో మహిళ వెల్లడించిందని పోలీసులు తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ చట్టంలోని పలు సెక్షన్ల కింద తిమార్పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని డీసీపీ సాగర్ సింగ్ వెల్లడించారు. తదుపరి దర్యాప్తు ముమ్మరం చేశామని చెప్పారు.

## ఎనిమిదవ విడత హరితహారానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి - అదనపు కలెక్టర్ రాజర్షి షా



సంగారెడ్డి, ఏప్రిల్ 29 (నేటి నిజం ప్రతినిధి): ఎనిమిదవ విడత హరితహారానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రాజర్షి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో హరితహారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ విడత హరితహారానికి ఆయా మున్సిపాలిటీల లక్ష్యం మేరకు మొక్కలు నాటుటకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలు పరిశీలించి, లక్ష్యానికి అనుగుణంగా అవసరమైన మొక్కలను కొనుగోలు చేయడానికి ప్రణాళిక చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసే మొక్కలు పొడవైన, మంచి మొక్కలు తీసుకురావాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కు మరింత మంచి పొడవైన మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు. పట్టణ ప్రగతి లో వచ్చిన నిధులలో 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్కు వినియోగించాలని స్పష్టం చేశారు. మే 20 నుండి జూన్ 5వ తేదీ లోగా అన్ని మున్సిపాలిటీలలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలన్నారు. నర్సరీలను సందర్శించి కావలసిన మొక్కల స్టాక్ ఉన్నది లేనిది చూసుకోవాలన్నారు. ప్లాంటేషన్ కి స్థలాలను ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ఎలాంటి గ్యాప్స్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో ప్రణాళికతో బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.